ఆంధ్రజ్యోతి

20 పేజీలు


మెదక్

ఆదివారం 27 ఆగస్టు 2017



జై గణేశా..

లోపలి పేజీల్లో..



రేగోడులో బాహుబలి వినాయకుడు

ప్రభుత్వ కార్యాలయాల్లోనే

ఆధార్

5

జిల్లాలో

స్వైన్‌ఫ్లూ కేసు

5

చవితి రోజున ఎట్టకేలకు వరుణుడు కరుణించాడు. మొన్నటి వరకు ఊరించి.. ఉడికించిన వాన రైతన్నలో సంతోషం పండించింది. రెండ్రోజులుగా దండిగా వానలు పడుతూ జిల్లాలోని 47 చెరువులు, చెక్‌డ్యాంలను నింపేసింది. 15 మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో 4.1 సగటు వర్షపాతం నమోదు కావడం ఈ సీజన్‌లో ఇదే ప్రథమం. అత్యధికంగా పాపన్నపేట మండలంలో 6.9 సెం.మీ. వాన కురిసింది.




జలకళను సంతరించుకున్న పోచారం ప్రాజెక్టు

దంచి కొట్టింది!

రైతన్నను మురిపించింది

- రెండ్రోజులుగా కుండపోత
- జిల్లాలో 4.1 సెం.మీ. సగటు వర్షపాతం
- ఈ సీజన్‌లో ఇదే ప్రథమం
- అత్యధికంగా పాపన్నపేటలో 6.9 సెం.మీ.
- పదిహేను మండలాల్లో 3 సెం.మీ. పైగా నమోదు
- నిండు కుండలా పోచారం ప్రాజెక్టు
- నిండిన 47 చెరువులు
- రైతుల్లో అమితానందం



20

నిండుకుండలా ఘణపురం



మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన బట్టర్‌ఫ్లై లైట్లు

బట్టర్‌ఫ్లై లైట్లను ప్రారంభిస్తున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతా

- అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా
- రూ. 60 లక్షలతో బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటు
- ప్రారంభించిన పద్మారెడ్డి

5

గణనాథుడికి ఎస్పీ పూజలు



పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎస్పీ చందనాదీప్తి

5

ఇంటర్వ్యూ



విశ్వమానవ అభివృద్ధికి

చిన్మయ మిషన్ కృషి

● యజ్ఞానందస్వామి, చిన్మయ మిషన్ ఉపాసకుడు

జగదేవ్‌పూర్: విశ్వమానవ అభివృద్ధికి చిన్మయ మిషన్ కృషి చేస్తోందని చిన్మయ మిషన్ ఉపాసకుడు యజ్ఞానందస్వామి పేర్కొన్నారు. చిన్మయ మిషన్ కార్యక్రమాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

చిన్మయ మిషన్ చేపట్టే కార్యక్రమాలు ఏమిటి ?

సనాతన జ్ఞానాన్ని ఇప్పటి టెక్నాలజీతో సమన్వయం చేసి వ్యక్తుల్లో ఉన్న సమగ్రత తెలివిని బయటకు తీసేందకు ప్రయత్నం చేస్తాం. అలాగే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతాం.

మీ ప్రకారం ఆధ్యాత్మిక సాధన అంటే ఏమిటి ?

ఆధ్యాత్మిక సాధన అనేది ప్రతి మనిషి తన నిత్య జీవితంలో చేసే పని దీక్షతో చేయడమే. ఏ రంగంలో ఉన్నవారైనా అక్కడ అంకిత భావంతో పనిచేసి సమష్టి అభివృద్ధికి కృషి చేస్తే సంస్థ పురోగతితో పాటు సమాజాభివృద్ధి సాగుతుంది.

చిన్మయ మిషన్ ద్వారా విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి ?

చిన్మయ మిషన్ ద్వారా ఎల్‌కేజీ నుంచి యూనివర్సిటీ వరకు విద్యా సంస్థలున్నాయి. వంద చిన్మయ విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మ్యూజిక్ సెంటర్లు, గురకులాలతో పాటు సివిల్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్లు, యూనివర్సిటీలు కూడా నడిపిస్తున్నాం.

మహిళల అభివృద్ధికి మీ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

మహిళల కోసం దేవీ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నాం. వాటి ద్వారా మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నాం. అలాగే బాలవిహార్, యువకేంద్రాలు, పెద్దలకు సత్సంగాలను నిర్వహిస్తున్నాం.

చిన్మయ మిషన్ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి ?

ఈ కేంద్రాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జగదేవ్‌పూర్, సిద్దిపేటతో పాటు పది కేంద్రాలున్నాయి. హైదరాబాద్‌లో మరో పది కేంద్రాలున్నాయి. వీటి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచడానికి పాటుపడుతున్నాం. అందరి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం.

మొక్కజొన్న కంకుల సీజన్ వచ్చిందంటే చాలు పిల్లలకు పెద్దలకు ఎంతో సంతోషం. ఇంట్లో ఎన్ని పిండి వంటకాలు ఉన్నప్పటికీ మొక్కజొన్న కుంకులు తింటే వచ్చే మజానే వేరు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో మొక్కజొన్నలు కోతకు వచ్చేవి. కానీ ఈ సంవత్సరం ముందస్తుగా వచ్చిన వర్షాలతో ఆగస్టులోనే కంకులు చేతికొచ్చాయి. దీంతో ప్రజలు ప్రతిచోట వీటిని ఆనందంగా తింటున్నారు. రుచితో పాటు ఎన్నో పోషకవిలువలు కలిగిన మొక్కజొన్నలపై ప్రత్యేక కథనం.

- గ్రామాల్లో ప్రారంభమైన మొక్కజొన్న కంకుల విక్రయాలు
- ఆరోగ్యానికి ఎంతో మేలు
- మార్కెట్‌లో మంచి డిమాండ్
- తినడానికి ఆసక్తి చూపుతున్న పట్టణవాసులు



హుస్నాబాద్‌లో మొక్కజొన్న కంకులను విక్రయిస్తున్న వ్యాపారులు

మొక్కజొన్నలో..

పోషకాలు మిన్న

హుస్నాబాద్ టౌన్ : మొక్కజొన్న కంకులకు ప్రస్తుతం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. హుస్నాబాద్ పట్టణంలోని కొందరు వ్యాపారులు గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి ఎకరం మొక్కజొన్న కంకులను రూ.20 వేల నుంచి రూ. 30 వేల మధ్యన కొంటున్నారు. కంకులు కోసుకొచ్చి హుస్నాబాద్ పట్టణంలో విక్రయిస్తున్నారు. పట్టణానికి చెందిన మారుపాక తిరుపతి, గందె బాలయ్య, మారుపాక కనుకయ్య, అసరవేని శ్రీనివాస్, అసరవేణి చిరంజీవి, చొప్పరి సందిప్ తదితరులు ఇలాగే కంకుల వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణ వాసులు కంకులను కొనుగోలు చేసుకుని పిండి వంటలను తయారు చేసుకుంటున్నారు. ఇక మరికొందరు చిన్న వ్యాపారులు పట్టణంలోకి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కంకులను బొగ్గులపై కాల్చి వేడివేడిగా అందిస్తున్నారు. వీటికీ మంచి డిమాండ్ ఉంది.

మొక్కజొన్నతో ఎన్నో ప్రయోజనాలు

- మొక్కజొన్న బలమైన ఆహార పదార్థం. వీటి గింజలను పచ్చిగా గాని కాల్చుకుని లేదా ఉడుకబెట్టుకొని తిన్నా ఎన్నో ప్రయోజనాలున్నాయి.
- మొక్కజొన్నతో గింజలతో పేలాలు, పాప్‌కార్న్‌ఫ్లేక్స్ తయారు చేస్తారు. లేత బేబికార్న్ జొన్నకంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకోవొచ్చు. మొక్కజొన్న గింజలనుంచి నూనె తీస్తారు. మొక్కజొన్నలను పశువుల దాణ, కోళ్ల దాణాగా కూడా ఉపయోగిస్తారు. బేకింగ్ పౌడర్ల తయారీలో వాడే పిండి పదార్థం రూపంలోను, అనేక రకాల మందుల తయారీల్లోనూ మొక్కజొన్నలను వాడుతుంటారు. విస్కీ తయారీలోనూ వీటిని ఉపయోగిస్తారు. ఇంకా అనేక పారిశ్రామిక ఉత్పత్తుల్లో కూడా మొక్కజొన్న ఉపయోగిస్తుంటారు.
- ఆరోగ్యానికి మొక్కజొన్నలు ఎంతో ఉపయోగపడతాయి. మొక్కజొన్న వేర్లు కాండం నుంచి తీసిన కషాయం ఆరోగ్యానికి ఎంతో మంచిది. కుండి చుట్టు ఉన్న మృదువైన దారాల నుంచి తీసిన కషాయం మధు మేహానికి చాలా మంచిది. ఒకప్పుడు కేవలం మొక్కజొన్న కండిలను కాల్చుకు తినేవారు. వాటి ఉపయోగం పెరగడం వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మొక్కజొన్న ఉత్పత్తి బాగా పెరిగింది. అందుకే ప్రస్తుతం అత్యధికంగా పండే పంటల్లో మొక్కజొన్న నాల్గో స్థానంలో నిలిచింది. డిమాండ్ పెరగడంతో రైతులు కూడా ఎక్కువగా పండిస్తున్నారు.





ఔషధ గుణాలూ మెండు

మొక్కజొన్న లవణాలు విటమిన్లు ఇన్సులిన్ మీద ప్రభావం చూపుతాయి. మధుమేహం ఉన్న వారు వీటిని తినడం మంచిది. రక్తలేమిని తగ్గిస్తూ రక్తం పెరగడానికి దోహదపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్దకం రాదు. చిన్న పేగుల పనితీరును క్రమబద్ధం చేస్తుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. మూత్రపిండాల పనితీరును అభివృద్ధి చేస్తుంది.

మొక్కజొన్నలో ఉండే పోషక విలువలు

పిండి పదార్థాలు	19 గ్రాములు
చక్కెర	3.2 గ్రాములు
పీచు పదార్థాలు	2.7 గ్రాములు
కొవ్వు పదార్థాలు	1.2 గ్రాములు
మాంసకృత్తులు	3.2 గ్రాములు
విటమిన్ ఎ	10.మైక్రో గ్రాం.1 శాతం
థయామీన్ (విటమిన్ బీ1)	0.2 మిల్లీగ్రాం 15 శాతం
నీయాసిన్ (విటమిన్ బీ3)	1.7 మిల్లీ గ్రాం 11శాతం



కార్మికులకు ఈఎస్ఐ వైద్యం దూరం

ఉద్యోగపర్వం

● వరప్రసాద్‌రెడ్డి, టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు



మండల పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలకు ఈఎస్ఐ వైద్యం అందని ద్రాక్షలా మారింది. జిన్నారం మండలంలో మూడు వందలపైగా పరిశ్రమలు, 65వేల మంది కార్మికులున్నారు. వీరిలో 80శాతం మందికి మాత్రమే ఈఎస్ఐ సౌకర్యం ఉంది. నిత్యం వైద్యం కోసం కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. పారిశ్రామిక వాడల్లో ఎక్కడా చికిత్స కేంద్రం లేకపోవడం బాధాకరం. గతంలో ఉన్న స్థానిక కేంద్రాన్ని ఇతర ప్రాంతానికి మార్చారు. కాగా బొల్లారంలో ఈఎస్ఐ కోసం స్థలం అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి దత్తాత్రేయ స్పందించి స్థానికంగా చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇందు కోసం త్వరలో మంత్రిని కలవడానికి వెళ్తున్నాం.

\- జిన్నారం

పూజలకు భాద్రపదం ఎంతో మంచిది

భక్తి

● చెప్పెల హరినాథశర్మ, మర్పడగ క్షేత్ర వ్యవస్థాపకుడు

శ్రావణ మాసం వెళ్లి భాద్రపదం వచ్చింది. భాద్రపదం దేవతా పూజలకు పితృ దేవతల పూజలకు ఎంతో మంచిది. భాద్రపదం చాంద్రమాసం ప్రకారం ఆరో నెల. ఈ మాసంలోని పూర్ణిమ తిథి రోజు చంద్రుడు పూర్వ భాద్ర నక్షత్ర సమీపంలోగాని, ఉత్తరభాద్ర నక్షత్ర సమీపంలోగాని ఉండడం వల్ల ఈ మాసానికి భాద్రపద మాసం అనే పేరు వచ్చింది. ఈ మాసం వర్ష రుతువులో రెండో నెల. భాద్రపద మాసంలోని శుక్ల పక్షం దేవత పూజలకు ప్రత్యేకం. కాగా కృష్ణపక్షం పితృ దేవతల ఆరాధనలకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహావిష్ణువు దశావతారాలు ధరించినట్లు అందరికి తెలిసిన విషయమే. దశావతారాల్లో మూడో అవతారమైన వరాహ అవతారాన్ని ఐదోవదైన వామనావతారాన్ని ఈ మాసంలోనే శ్రీమన్నారాయణుడు ధరించి దుష్ట శిక్షణ గావించారు. అందుకే ఈ మాసంలోనే దశావతర వ్రతం చేయాలనేది శాస్త్ర వచనం. ఈ మాసంలో మహిళలు పలు వ్రతాలు పాటిస్తే మంచి ఫలితం ఉంటుంది. భాద్రపద శుక్లపక్షం తదియ రోజు హరితాళిక వ్రతం లేదా సువర్ణ గౌరీ వ్రతం చేయాలి. శివ పార్వతులను పూజించి పదహారు కుడుములు నైవేద్యంగా సమర్పించాలి. ఉండ్రాళ్ల తద్ది, వినాయకచవితి, పరివర్తన ఏకాదశి, వామన జయంతి, అనంత చతుర్ధశి తదితర పండుగలు ఈ మాసంలోనే వస్తాయి.



\- కొండపాక



తండాలో కూలిన ఇంటి గోడ

అల్లాదుర్గంలో 40.5 ఎంఎం వర్షపాతం

● ముప్పారం తండాలో కూలిన ఇల్లు

అల్లాదుర్గం: మండలంలో శుక్రవారం సాయంత్రం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రైతులు హర్షించారు. కొన్నాళ్లుగా వర్షం లేక మండలంలోని పలు ప్రాంతాల్లో పంటచేలు ఎండిపోతున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాగా వరుణిడి కరుణతో కురిసిన వర్షం ఎండుతున్న పంటలకు ఊపిరి పోసిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షం వల్ల మండలంలోని ముప్పారం గిరిజ తండాలో నెనావత్ లక్ష్మణ్‌నాయక్‌కు చెందిన పెంకుటిల్లు గోడ కూలిపోయింది. పెనుప్రమాదం తప్పిందని భాదితుడు వాపోయారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



గేదె కళేబరం

పెద్దశంకరంపేట: పెద్దశంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి లో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్ తగిలి గేదె మృతిచెందిన ఘటన శనివారం జరిగింది. గ్రామానికి చెందిన బత్తులకిసన్ రోజు మాదిరిగానే గేదెలను మేతకు పంపాడు. కాగా విద్యుత్‌షాక్ తగలడంతో మృతి చెందింది. రూ.40,000 నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

పురుగుమందు తాగి తండ్రి, కొడుకు ఆత్మహత్య

● తండ్రి మరణాన్ని తట్టుకోలేకే.. ● ఒకరోజు తేడాతో ఘటనలు ● పండుగ పూట కుటుంబంలో విషాదం



మృతులు సంత్రాలు, చిన్ని

మద్దూరు: కుటుంబ కలహాలతో మృతిచెందిన తండ్రి మరణాన్ని తట్టుకోలేక కుమారుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సలాఖపూర్ చోటుచేసుకొంది. ఎస్ఐ వీరేందర్ కథనం ప్రకారం.. మండలంలోని ధర్మారం శివారు పిట్టలకాలనీకి చెందిన గుజరాతి సంత్రాలు(55)కు ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్య భాగ్యమ్మను వదిలి పదేళ్ల క్రితం వేలేరు మండలం చౌడాసిపల్లిలోని రాజమ్మను పెళ్లి చేసుకున్నాడు. రాజమ్మ దగ్గరనుంచి ఆరు మాసాల క్రితం సలాఖ్‌పూర్‌కు వచ్చి మొదటి భార్య భాగ్యమ్మతో కల్సి గ్రామ శివారులోని ఓ రైతు మామిడి తోటను కౌలు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం చిన్న భార్య రాజమ్మ దగ్గరకు వెళ్లి వచ్చాడు. రాజమ్మ రానివ్వడం లేదని, ఆమెకు ఫోన్ చేస్తుండటంతో విసుగుచెందిన భాగ్యమ్మ రానివ్వనప్పుడు ఎందుకు ఫోన్ చేస్తున్నావని మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన సంత్రాలు గురువారం ఆ తోటలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు. తండ్రి సంత్రాలు మరణ వార్తను తట్టుకోలేక మూడో కుమారుడు గుజరాతి చిన్ని(18) కూడా అదే మామిడితోటలో పురుగు మందు తాగాడు. చికిత్స కోసం చేర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఆ కుటుంబంలో పండుగపూట ఒకరోజు తేడాతో తండ్రీ కొడుకులు మృతిచెందడంతో పిట్టలకాలనీతో పాటు సలాఖ్‌పూర్‌లో విషాదం నెలకొంది. కాగా.. సంత్రాలు మొదటి భార్యకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎస్పీఎం జిల్లా అధ్యక్షుడి మృతి



యశ్వంత్‌రెడ్డి (ఫైల్)

తూప్రాన్: తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులో హైవేపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ (ఎస్పీఎం) జిల్లా అధ్యక్షుడు గుర్రాల యశ్వంత్‌రెడ్డి(38) మృతిచెందారు. తూప్రాన్ మండలం లింగారెడ్డిపేటకు చెందిన గుర్రాల యశ్వంత్‌రెడ్డి 18ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వర్కర్స్ ఆసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా యశ్వంత్‌రెడ్డి కొనసాగుతున్నారు. గతనెల 31 నుంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం(ఎస్పీఎం) కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొంటున్నారు. కాగా గురువారం అర్థరాత్రి మరో విద్యుత్ ఉద్యోగి లక్ష్మీనారాయణతో కలిసి స్వగ్రామం లింగారెడ్డిపేటకు వెళ్తుండగా లింగారెడ్డిపేట బస్టాప్ సమీపంలో హైవే 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ యశ్వంత్‌రెడ్డి మృతిచెందాడు. యశ్వంత్‌రెడ్డికి భార్య నీరజా, సాయిశ్రీజా, నిఖిల్‌రెడ్డి సంతానం. యశ్వంత్‌రెడ్డి మరణించిన విషయం తెలియగానే జిల్లా నలుమూలల నుంచి ఎస్పీఎం కార్మికులు భారీ ఎత్తున ఆయన అంత్యక్రియలకు తరలివచ్చారు. కేసు నమోదు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ పరశురాం తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



ప్రశాంత్ మృతదేహం

శివ్వంపేట: శివ్వంపేటకు చెందిన యువకుడు వినాయకచవితి నాడు పూజ కోసం పూలు తీసుకురావడానికి వెళ్లి మొక్కజొన్న చేనులో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. శనివారం ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక చవితిని పురస్కరించుకుని ఎర్రబోయిన ప్రశాంత్(23) వినాయకుడి పూజ కోసం పూలు తీసుకురావడానికి శుక్రవారం తెల్లవారుజామున వెళ్లి గ్రామ శివారులోని గొల్ల సత్తయ్య మొక్కజొన్న చేనులో పందుల కోసం ఏర్పాటు చేసిన పెన్సింగ్ వైరుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నర్సింగ్‌రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చింతచెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

అల్లాదుర్గం: వినాయకచవితి సందర్భంగా చితంకాయ తెంపేందుకు చెట్టు ఎక్కి ప్రమాదావశాత్తు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబంలో పండుగపూట విశాదాన్ని నింపింది. అల్లాదుర్గం మండలంలోని చిల్వర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కుసంబీనగర్(పల్లెగడ్డ)కు చెందిన అంకిడి లింగమయ్య(57) గురువారం నాటి మధ్యాహ్నం చిల్వర్ గ్రామ శివారులోని చింతచెట్టును కాయలను తెంపేందుకు ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోవడంతో అతడిని భార్య కేశమ్మ, కుమారుడు అంజయ్య జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ మహ్మద్ గౌస్ వివరించారు. మృతుడి బావమరిది సంగ్రు లింగమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.



లింగమయ్య మృతదేహం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

● బస్సు- ఆటో ఢీకొనడంతో ఘటన

● పండుగ పూట జోగిపేటలో విషాదం



ఆటోలో నుంచి బయటకు తీసిన మృతదేహాలు

జోగిపేట: పండుగ రోజున జోగిపేటలో విషాదం నెలకొంది. శుక్రవారం బస్సు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. అందోలు మండలంలోని ఎర్రారం గ్రామానికి చెందిన స్నేహితులు రమేశ్, ప్రభాకర్, పాషా జోగిపేటకు పాషాకు చెందిన ఆటోలో బయలుదేరారు. జోగిపేటలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, వ్యవసాయ శాఖ కార్యాలయం మధ్యలోకి రాగానే హైదరాబాద్ నుంచి డెగ్లూర్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న రమేశ్(22), డ్రైవర్ పాషా(21) అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ప్రభాకర్(22)అనే యువకుడు తీవ్రగాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ పరమేశ్వర్‌గౌడ్ హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో ప్రభాకర్‌ను సంగారెడ్డిలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. పాషా, రమేశ్ మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ పరమేశ్వర్‌గౌడ్ తెలిపారు.

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట క్రైం: ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తిచెందిన వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా మందపేట మండలం వెలగతోడు గ్రామానికి చెందిన యనమాల రామకృష్ణ అలియాస్ కృష్ణ పనింద్ర(34) రెండేళ్ల క్రితం బ్రతుకుదెరువు కోసం సిద్దిపేటకు వచ్చాడు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల రాజరాజేశ్వరి బైక్ జోన్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై జీవితం మీద విరక్తి కలిగి శుక్రవారం రాత్రి లింగారెడ్డిపల్లి శివారులో మెట్టు బండల దగ్గర పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృత దేహానికి పంచనామ విధించి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతిడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి 2 సంవత్సరాల పాప వున్నట్టు తెలిపారు.

గుండెపోటుతో నాయకుడి మృతి

జగదేవ్‌పూర్: టీఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల నాయకుడు కొంతాజీ సాంబయ్య(40) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. సాంబయ్యకు భార్య కావేరి, ఇద్దరు పిల్లలున్నారు. అతని కుటుంబాన్ని టీఎస్ఆర్డీసీ ఛైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జడ్పీటీసీ రాంచంద్రం, పీఏసీఎస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, రవిగౌడ్, భాగ్యబాల్‌రాజు, మహేందర్, కరుణాకర్, రజితరమేశ్, మల్లయ్య, నవ్యసుమన్, ఎంపీటీసీలు కోటయ్య, మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుండ రంగారెడ్డి, యాదవరెడ్డి, జంభుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాసపాక యాదగిరి, ధర్మారం మల్లేశం తదితరులు సాంబయ్య కుటుంబీకుల్ని పరామర్శించారు.

లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న కలెక్టర్



పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ భారతిహోళికేరి

శివ్వంపేట: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం వినాయక చవితి పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి కుటుంబసమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం, అర్చన, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ పూజారి ధనుంజయశర్మ వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

తట్టు వ్యాధి నివారణకు రుబెల్లా టీకాల పంపిణి

వెల్దుర్తి: పుట్టిన పసిబిడ్డ దశ నుంచి 15 ఏళ్ల వరకు ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో తట్టువ్యాధి నివారణకు రుబెల్లా టీకాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్దుర్తి జడ్పీటీసీ లక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీ సునీతాప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం వెల్దుర్తిలోని కొప్పులపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రుబెల్లా టీకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం భాస్కర్, సర్పంచ్ సత్యమ్మ, ఈశ్వర్‌గౌడ్, ఏఎన్‌ఎంలు, టీఆర్ఎస్ నాయకులు కిషన్‌గౌడ్, ఉప సర్పంచ్ యెల్లంతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల మృతిపై అధికారుల విచారణ

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం కొప్పులపల్లి ఊరచెరువులో బుధవారం చేపలు మృతి చెందడంతో శుక్రవారం మెదక్ మత్స్యశాఖ కార్యాలయ ఫీల్డ్ ఆఫీసర్ సిద్ధిరాములు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఏడీ లక్ష్మీనారాయణ, ఎఫ్‌డీవో నర్సింహరావు ఆదేశాల మేరకు కొప్పులపల్లిలో చేపల మృతిపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులో నీటి రంగులో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. చెరువు వద్దకు ముదిరాజ్ కులస్తులు, మత్స్య సహకార సంఘం సభ్యులు బాబు, చంద్రం, రాములు, రఘుపతి, బాలేష్‌లు చేరుకొని విష ప్రయోగం జరగడం వల్లే చేపలు మృతి చెందాయని అనుమానం వ్యక్తం చేశారు. ఇదే చెరువులో బుధ వారం రోజు గ్రామంలోని రైతు చంద్రాగౌడ్‌కు చెందిన నాలుగు పశువులు నీరు తాగడం వల్ల అస్వస్థతకు గురవడంతో పశువైద్యుల ద్వారా చికిత్స చేయించడం ద్వారా ప్రాణహాని తప్పిందని ముమ్మాటికీ విష ప్రయోగం జరిగిందని తెలపడంతో సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

స్పష్టతలేని ప్రాజెక్టులపై ప్రజాభిప్రాయమా ?

- మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

మెదక్ రూరల్: జిల్లాకు సాగు, తాగు నీరు ఎక్కడి నుంచి ఇస్తారో స్పష్టత లేకుండా ప్రజాప్రాయ సేకరణ ఎలా చేస్తారని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం మెదక్ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రాష్ట్రంలో మొదటి సారిగా ప్రాజెక్టులు కడుతున్నట్లు ఆర్భాటం చేస్తుందని ఎద్దేవా చేశారు. గతంలోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తెలంగాణలోని తొమ్మిది జిల్లాలో జలయజ్ఞం అమలైన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదన్నారు. కానీ ప్రాజెక్టు నుంచి జిల్లాకు ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో ముందుగా రైతులకు వివరించాలన్నారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రతి పక్ష నేతలకు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జడ్పీటీసీలకు, నేతలకు ఎలాంటి ఆహ్వానం ఇవ్వకుండా అభిప్రాయం సేకరణ ఎవరితో చేశారని ప్రశ్నించారు. అనంతరం మెదక్ పట్టణ నుంచి బైక్‌లపై ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌వోకు వినతి పత్రం అందజేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు మామిళ్ల అంజనేయులు, మాజీ జడ్పీటీసీ మల్లప్ప, గూడూరి అంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దయ్య, ఎంపీటీసీ శ్రీకాంత్, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, షాకీర్, మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు, సలీం, విక్రం, జుల్ఫికర్, లల్లూ, రాంచందర్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ ఏసురెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

అఖిలపక్షం నిరసన

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ శంకుస్థాపనపై

- శిలాఫలకం తోరణాలు చించివేత, అడ్డుకున్న పోలీసులు
- కార్యక్రమానికి హాజరు కాని డిప్యూటీస్పీకర్
- హరీశ్‌రావు రాకకోసం వాయిదా వేశామన్న టీఆర్ఎస్ శ్రేణులు



ఆందోళనకారులను అడ్డుకుంటున్న పోలీసులు

మెదక్ మున్సిపాలిటీ: నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు ఉండాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశంతో మెదక్‌పట్టణంలో కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం పట్టణానికి వచ్చిన సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇదే క్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సైతం నిర్మించేందుకు భూమిపూజ కోసం ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం వద్ద ఏర్పాట్లు చేశారు. కోటి రూపాయలతో నిర్మించనున్న ఈ క్యాంపు కార్యాలయానికి ముఖ్యఅతిథులుగా మంత్రి హరీశ్‌రావు పాల్గొంటున్నట్లుగా శిలాఫలకంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయం నిర్మిస్తే నూతన కలెక్టరేట్ ఎక్కడ నిర్మిస్తారంటూ అఖిలపక్షం నాయకులు ఆందోళనకు దిగారు. ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నూతన కలెక్టరేట్ నిర్మించాలని ప్రజలు ఏకాభిప్రాయంతో ఉన్నారని, ఇదే ఆవరణలో క్యాంపు కార్యాలయం నిర్మిస్తే ఎలా అని భూమిపూజ చేస్తున్న స్థలానికి చేరుకొని నిరసన తెలియజేశారు. అంతేగాకుండా శిలాఫలకానికి ఏర్పాటు చేసిన తోరణాలను చించివేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అఖిలపక్షం నాయకులను అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం క్యాంపు కార్యాలయ నిర్మాణానికి డిప్యూటీస్పీకర్ భూమిపూజ చేసేందుకు రాలేదు. మిగతా కార్యక్రమాల్లో పాల్గొని వెళ్లిపోయారు. అఖిలపక్ష నేతల ఆందోళన వల్ల డిప్యూటీస్పీకర్ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారనడం అవాస్తవమని, మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించేందుకే వాయిదా వేసినట్లు టీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. ఈ ఆందోళనలో అఖిలపక్షం నాయకులు కొండన్ సుభాష్‌గౌడ్, ఎంఎల్ఎన్ రెడ్డి, నందారెడ్డి, శంకర్, నర్సింహారెడ్డి, శ్యామ్‌రావు, లల్లూ, బాల్‌రాజు, అరవింద్ ఉన్నారు. భూమిపూజ కార్యక్రమం వాయిదా పడిన విషయం టీఆర్ఎస్ శ్రేణులను ప్రశ్నించగా మంత్రి హరీశ్‌రావు రాకపోవడం వల్లనే క్యాంపు కార్యాలయానికి భూమిపూజ చేయలేకపోయామని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖకు ఇన్‌చార్జి అధికారులే దిక్కు

- ఏఈ పోస్టులకు రెగ్యులర్ అధికారులు కరువు
- గ్రామాలలో సరిపడా లేని లైన్‌మన్లు
- నర్సాపూర్‌లో విద్యుత్‌శాఖ అస్తవ్యస్తం



నర్సాపూర్‌లో విద్యుత్‌శాఖ కార్యాలయం

నర్సాపూర్: నర్సాపూర్‌లో ఉన్న ఏడీఈ, ఏఈ పోస్టులు కూడా గత కొన్ని నెలలుగా రెగ్యులర్ అధికారులు లేక విద్యుత్‌శాఖ కార్యాలయం స్థానికంగా అస్తవ్యస్తంగా మారింది. నర్సాపూర్ ఏడీ మూడు నెలల క్రితం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఏఈగా ఉన్న వ్యక్తి ఏడాది క్రితం పదోన్నతిపై వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాడు. దీంతో అప్పటి నుంచి రెండు పోస్టులు కూడా ఇతర ప్రాంతాల అధికారుల ఇన్‌చార్జిలతోనే కొనసాగుతూ వస్తోంది. దీంతో విద్యుత్ పరమైన సమస్యలు పరిష్కరించడానికి స్థానికంగా అధికారులు ఎవరూ అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు రెగ్యులర్ అధికారులను తీసుకువద్దామన్న దానిపై దృష్టి పెట్టకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు నర్సాపూర్ ఇన్‌చార్జి ఏడీఈగా గుమ్మడిదలకు చెందిన ఏడీఈ, ఏఈగా హత్నూర మండల ఏఈలు వ్యవహరిస్తూ వచ్చారు. అయితే ఆ రెండు కూడా సంగారెడ్డి జిల్లాలోకి వెళ్లడంతో ఈ మధ్యనే విద్యుత్‌శాఖను కూడా విభజించారు. దీంతో రెగ్యులర్ అధికారులు వస్తారని ఆశించిన స్థానికులకు తిరిగి ఇన్‌చార్జిలను నియమించడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవడానికి పెద్దపెద్ద నాయకులున్నారే తప్పా నెలల తరబడి రెగ్యులర్ అధికారులను తీసుకురావడంలో విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నర్సాపూర్‌కు మెదక్ ఏడీఈ, మెదక్ ఏఈలను ఇన్‌చార్జిలుగా నియమించారు. నర్సాపూర్‌కు మెదక్ మధ్య 40కిలోమీటర్లకు పైగా దూరం ఉంటుంది. దీంతో ఆ అధికారులు ఇన్‌చార్జిగా ఉన్న నర్సాపూర్ పట్ల చిన్నచూపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. నర్సాపూర్ కార్యాలయానికి ఈ ఇద్దరు అధికారులు కూడా ఎప్పుడు వస్తారో కూడా తెలియని అయోమయ పరిస్థితి. ఏదేని విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు కనీసం ఫోన్‌లో స్పందించే వారు కూడా కరువయ్యారు. ఉన్నతధికారులు ఇద్దరు కూడా ఇన్‌చార్జిలు కావడంతో కింది స్థాయి సిబ్బందిపై పూర్తిగా పర్యవేక్షణ కరువైంది. దీంతో వారు కూడా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలున్నాయి. పైగా ఒక్కో పంచాయతీకి ఒక్కో లైన్‌మెన్ అయినా ఉండాల్సి ఉండగా ప్రస్తుతం మూడునాల్గు పంచాయతీలకు ఒక్క లైన్‌మెన్ ఉండటంతో వారు ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలియని అయోమయ పరిస్థితి. గ్రామాలలో కూడా ఏదైనా విద్యుత్ సమస్య తలెత్తితే చేసే వారు కూడా లేకుండా పోయారు. ఉన్న ఇద్దరు ముఖ్య అధికారులు ఇన్‌చార్జిలే ఉండటంతో నర్సాపూర్ విద్యుత్‌శాఖలో అధికారుల కుర్చీలు ఎప్పుడు ఖాళీగానే ఉంటాయి. కొత్తగా ఏర్పడిన మెదక్ జిల్లాలో జిల్లా కేంద్రమైన మెదక్ తర్వాత అత్యంత కీలకమైనది నర్సాపూర్ పైగా కొత్తగా డివిజన్‌గా ఏర్పడి డివిజన్ స్థాయి కార్యాలయాలు వస్తాయన్న ఆశతో ఉన్న ఈ ప్రాంత ప్రజలకు ఉన్న కార్యాలయాలలో నెలల తరబడి ఇన్‌చార్జిలతోనే నడిపిస్తుండటం పైగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాల్సిన శాఖ అయిన విద్యుత్‌శాఖలో ఈ విధంగా ఉండటం విచారకరం. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపి రెగ్యులర్ విద్యుత్ శాఖ ఏడీఈ, ఏఈలను వెంటనే నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి లబ్ధిదారుల గుర్తింపు

- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ భారతిహోళికేరి

తూప్రాన్: ప్రభుత్వం బతుకమ్మ పండుగకు మహిళలకు అందజేయనున్న బతుకమ్మ చీరల పంపిణీకి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్ సూచించినట్లు జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ తహసీల్దారు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ భారతిహోళికేరి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు విచ్చేస్తున్న బతుకమ్మ చీరలను నిలువ చేయడానికి గోదాములను గుర్తించాలని సూచించినట్లు తెలిపారు. బతుకమ్మ చీరలు పంపిణీ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని సీఎస్ సూచించినట్లు తెలిపారు. అలాగే హరితహారంలో మొక్కల పెంపకంపై సమీక్ష జరిగిన్నట్లు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమంలో స్పీడ్ పెంచాలని సూచించినట్లు తెలిపారు. జిల్లాలో హరితహారం లక్ష్యం పూర్తి చేసేందుకు శాఖల వారీగా సమీక్ష చేయాలని సీఎస్ ఎస్పీ సింగ్ సూచించినట్లు కలెక్టర్ భారతిహోళికేరి తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ సీతారామారావు, తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో స్వైన్‌ఫ్లూ

హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలింపు

తూప్రాన్: మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన ఉడుత కమలమ్మ (60)కు స్వైన్‌ఫ్లూ సోకింది. కమలమ్మ నాలుగైదు రోజులుగా జ్వరంతో బాధపడుతుండటంతో సూరారంలో నారాయణ హృదయాలయం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ స్వైన్‌ఫ్లూ పరీక్షలు నిర్వహించగా, పాజిటివ్‌గా రిపోర్టు వచ్చినట్లు ఆమె కుమారుడు బాలేశ్ తెలిపారు. వైద్యుల సూచన మేరకు శనివారం రాత్రి సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌కు తరలిస్తున్నట్లు బాలేష్ తెలిపారు.

చరిత్ర అధ్యాపకుడు విజయ్‌కుమార్‌కు డాక్టరేట్



విజయ్‌కుమార్‌కు అవార్డు అందజేస్తున్న రెడ్డి శ్యామల

మెదక్ అర్బన్: గతంలో నాన్‌స్టాప్‌గా 24 గంటల పాటు నిరంతర విద్యా బోధన చేసి 14వ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన చరిత్ర అధ్యాపకుడు జవాజి విజయ్‌కుమార్ మరో అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ పొట్టిశ్రీరాములు యూనివర్సిటీలో శనివారం ఎగ్జామ్స్ కంట్రోలర్ రెడ్డి శ్యామల ఆయనకు అందజేశారు. 2012-13లో పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీలో హిస్టారికల్, టూరిస్ట్ ప్లేస్ ఆఫ్ మెదక్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధనా వ్యాసం రాసినందుకు అతడికి డాక్టరేట్ వచ్చింది. విజయ్‌కుమార్ పీహెచ్‌డీలో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. ఒక ఇంటర్నేషనల్ సెమినార్‌తో పాటు 10 నేషనల్ సెమినార్‌లలో పాల్గొని పత్రాలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ 24 గంటల విద్యాబోధన చేసి వరల్డ్ రికార్డ్ పొందిన రోజే డాక్టరేట్ బిరుదును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

మెదక్ అర్బన్: పెన్షన్ ప్రభుత్వం వేసే భిక్ష కాదు.. ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కు అని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ఉపాధ్యాయ పోరాట సమితి టీయూపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సౌలభ్యాలు కొల్లగొట్టడమే ఉద్యమాలకు ఊపిరి పోస్తుందన్నారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులుగా ఐదేళ్లు మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులుగా పని చేసిన వారు పదవీ విరమణ అనంతరం లక్షల్లో భృతి, సౌకర్యం పొందుతుంటే, 30 ఏళ్లు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులకు వసతులు కల్పించకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు టీయూపీసీ పోరాడుతుందన్నారు. అక్టోబర్‌లో 'చలో హైదరాబాద్' నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వాలు కళ్లు తెరవకపోతే 2019 ఎన్నికల్లో ప్రధాన ఎజెండాగా పెన్షన్ తెరపైకి తెచ్చి మహా ఉద్యమాలు చేపడతామన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్యాలు, సంగయ్య, బాధ్యులు రాంకిషన్, జీవరత్నం, యాదగిరి, కాముని రమేష్, చంద్రశేఖర్, శేఖర్, భూషణం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి

జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతా

- అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా
- రూ. 60 లక్షలతో బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటు
- ప్రారంభించిన పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రం మెదక్ పట్టణాన్ని జిల్లా కేంద్రానికనుగుణంగా అన్ని హంగులు సమకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నూతనంగా రూ. 60 లక్షలతో ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై లైట్లను పద్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం 27వ వార్డులోని బుడగ జంగాల కాలనీలో రూ. 10 లక్షలతో నిర్మించిన పార్కు ప్రహరీ గోడను ఆమె ప్రారంభించారు. పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ క్రమంలోనే జిల్లా ఏర్పాటుతో పాటు జిల్లా కేంద్రానికి అవసరమైన అన్ని హంగులను సమకూర్చేందుకు సీఎం కేసీఆర్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇప్పటికే నూతన కలెక్టరేట్ కార్యాలయానికై స్థలాన్ని పరిశీలించడంతో పాటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కూడా స్థలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రధాన రహదారి పనులు అభివృద్ధి దశలో ఉన్నాయని పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యాక జిల్లా కేంద్రం రూపురేఖలు మారిపోతా యని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటు ఇప్పటికే రెండు మినీ ట్యాంక్ బండు పనులు అభివృద్ధి దశలో ఉన్నట్లు వివరించారు. జిల్లా కేంద్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని ఆమె హామీనిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, జడ్పీటీసీ లావణ్యారెడ్డి, ఎంపీపీ లక్ష్మికిష్టయ్య, కౌన్సిలర్లు ఐతారం నర్సింలు, సులోచన ప్రభురెడ్డి, మాయ మల్లేషం, ఆర్కె శ్రీనివాస్, ఆరేళ్ల గాయత్రి, చంద్రకళ, రాధాబాయి, లింగారెడ్డి, గడ్డమీది కృష్ణాగౌడ్, జీవన్‌రావు, చల్ల నరేందర్, సాధీక్, హమీద్ ఉన్నారు.



క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయకుడికి పూజలు చేస్తున్న డిప్యూటీస్పీకర్, మున్సిపల్ చైర్మన్

అధికారుల తీరుపై కౌన్సిలర్ అసంతృప్తి

బట్టర్ ఫ్లై లైట్ల శిలాఫలకంలో ఆ వార్డు కౌన్సిలర్ పేరు లేకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దళిత కౌన్సిలర్ అనే గౌరవం లేకుండా తన పేరు అభివృద్ధి పనుల్లో పేర్కొనలేదని ఆ వార్డు కౌన్సిలర్ ఐతారం నర్సింలు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తన వార్డు పరిధిలో ఇంత పెద్ద ప్రారంభోత్సవం జరిగినా ఆర్‌అండ్ బీ అధికారులు గౌరవించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎకో గణనాథుడికి పద్మారెడ్డి పూజలు

మెదక్: టీఆర్ఎస్ క్యాంపు, మున్సిపల్ కార్యాలయాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి మట్టి గణనాథులకు ప్రత్యేక పూజలు జరిపారు. ప్రముఖ పురోహితుడు శాస్త్రోక్తంగా పూజలు గావించారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తోడ్పాటు నందించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన ప్రతిమలు పర్యావరణానికి మేలు చేకూర్చవని, ముప్పుగా పరిణమిస్తాయని పేర్కొన్నారు.

మట్టి గణపతికి ఎస్పీ పూజలు

మెదక్ క్రైం: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఎస్పీ చందనాదీప్తి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలని కోరారు. వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ గోవర్ధన్, ఎస్బీఎస్ఐ నగేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఆధార్

- ప్రైవేటు మీసేవ కేంద్రాలను తరలించాలి
- సేవలను పారదర్శకంగా నిర్వహించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- కేంద్రాల తరలింపునకు ఈనెల 31 వరకు గడువు

మెదక్ అర్బన్: ఇక నుంచి ఆధార్ నమోదు కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోకి రానున్నాయి. ఇప్పటి వరకు ప్రైవేటు మీసేవ కేంద్రాలకు అనుసంధానంగా కొనసాగుతున్న ఆధార్ సెంటర్లను మార్చాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. సేవలు పారదర్శకంగా కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకోగా ఈనెల 31 వరకు గడువు విధించింది.

ఆధార్ సేవల్లో అందిస్తున్న మీసేవ కేంద్రాలు ఇక ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోనే ఉండాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఆధార్ శాశ్వత నమోదు కేంద్రాలను ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోకి తరలించాలని అధికారులకు ఆదేశాలు అందాయి. ప్రభుత్వం నుంచి ప్రజలు సంక్షేమ పథకాల అమలుకు ఆధార్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రామాణికంగా తీసుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆధార్ సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, ఆధార్ జారీలో ఇష్టం వచ్చినట్లు వ్యవహ రించడం, సేవలను అడ్డం పెట్టుకొని సొమ్ము చేసుకోవడం, సకాలంలో ఆధార్ ఇవ్వకపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వాల దృష్టికి వచ్చింది. ఆధార్ మీసేవ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచించింది. అధికారుల పర్యవేక్షణలోనే ఆధార్ జారీ కేంద్రాలుంటే ప్రజలకు అవస్థలు తప్పుతాయని పేర్కొంది. ఇందులో ప్రైవేటు స్థలాల్లో ఉన్న మీసేవ కేంద్రాలను ప్రభుత్వ కార్యాలయాలకు తరలించేందుకు ఈనెల 31 వరకు గడువు విధించింది. కానీ దీనిపై అధికారులు ఇప్పటి వరకు స్పందించకపోవడం గమనార్హం.



మెదక్‌లోని ఆధార్ నమోదు కేంద్రం

ఆసరాకు ఆధారే ఆసరా

మీసేవ కేంద్రాలను ప్రభుత్వం డిజిటల్ సేవా కేంద్రాలుగా మార్చి ప్రజలకు సేవలందిస్తున్న విషయం తెలిసిందే. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాలు ప్రైవేటు స్థలాల్లో ఉండి ప్రజలకు సేవలు అందిస్తుంది. కొత్త ఆధార్‌కార్డు, ఎన్‌రోల్‌మెంట్, నమోదు తర్వాత ఆధార్‌కార్డు జారీ, కార్డులో పేర్లు, చిరునామా, వయసు వంటి మార్పులు, చేర్పులు చేస్తూ ఆధార్ సేవలు అందిస్తున్నాయి. ఇందుకు నిర్ణీత రుసుము కాకుండా ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గతంలో ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.200 నుంచి రూ.1000 వరకు పెంచింది. లబ్ధిదారుల ఎంపికకు ఆధార్‌ను ప్రామాణికంగా తీసుకుంది. ఈనేపథ్యంలో భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి.

సొమ్ము చేసుకుంటున్నారిలా

ఆధార్ కార్డులో 60 ఏళ్లకు ఏ ఒక్క సంవత్సరం తక్కువగా ఉన్నా పింఛన్ ఇవ్వలేదు. ఆధార్ కార్డులో వయసు సరి చేసుకునేందుకు లబ్ధిదారులు మీసేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. దీనిని ఆసరాగా చేసుకొని మీసేవ నిర్వాహకులు కొందరు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. పింఛన్ కోసం వయసును సరిచేసిన ఆధార్‌కార్డులు అప్పట్లో ఎక్కువ సంఖ్యలో బయటకు వచ్చాయి. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఆధార్ కార్డులో వయసును సరి చేయకూడదని మీసేవ కేంద్రాలకు ఆదేశాలు జారీ చేశాయి. దీంతో సొమ్ము దోపిడీకి కొంత అడ్డుకట్ట పడింది. కాగా ఆధార్ నంబర్ ప్రతి ఒక్కరికి తప్పనిసరి కావడంతో ప్రజలు కేంద్రాలకు వెళ్లక తప్పడంలేదు. సేవలనే దృష్టిలో ఉంచుకొని నిర్వాహకులు ఇప్పటికీ దోపిడి కొనసాగిస్తున్నారనే విమర్శలున్నాయి. దీనిపై దృష్టి సారించిన సుప్రీంకోర్టు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా మీసేవ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆధార్ సేవలపై అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలా జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల ప్రభుత్వం పోస్ట్ ఆఫీసుల్లో కేంద్రాలను ప్రారంభించిన విషయం తెలిసిందే.

తరలింపునకు ఈనెల 31 గడువు

ప్రైవేటు స్థలాల్లో ఉండి ఆధార్ సేవలను అందిస్తున్న మీసేవ కేంద్రాలను ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోకి తరలించేందుకు ఈనెల 31 వరకు గడువు ఉంది. పట్టణాలతో పాటు ఆయా మండలకేంద్రాలు, వివిధ గ్రామాల్లో మీసేవ కేంద్రాలున్నాయి. గ్రామాల్లో ప్రైవేటు స్థలాల్లో ఉండి ఆధార్ సేవలను అందిస్తున్న కేంద్రాలను ఆయా మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల ఆధీనంలోకి తరలించాలి. మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, స్త్రీశిశుసంక్షేమ అధికారులతో పాటు మరో 15 మంది అధికారులు ఉంటారు. అక్కడ అందుబాటులో ఉన్న ఏ ప్రభుత్వ కార్యాలయ భవనంలోకైనా మార్చాల్సి ఉంటుంది. పట్టణంలో ఉన్న ఆధార్, మీసేవ కేంద్రాలను కలెక్టరేట్ భవనంలో, జిల్లా పరిషత్ కార్యాలయాల ఆవరణల్లో, మున్సిపాలిటీ కార్యాలయాల పరిధిలోకి తరలించాల్సి ఉంటుంది. భవనాలు అందుబాటులో లేని ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న ప్రాంతాల్లోకి మార్చాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 41 టీఎస్ ఆన్‌లైన్‌లో ఆధార్ కేంద్రాలు ఉండగా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, జహీరాబాద్, సధాశివపేట పట్టణాల్లో ఐదు శాశ్వత ఆధర్ సెంటర్లు కొనసాగుతున్నాయి.

సినిమాలు		రామాయంపేట		మెదక్	
నర్సాపూర్		సంతోష్	వివేక్ 2	సినీమ్యాక్స్	జయ జానకీనాయక
సాయి	జయ జానకీనాయక	సాయిరామ్	లై	గంగినేని	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస	లై	పెద్దశంకరంపేట		సాగర్	వివేక్ 2
		లక్ష్మి	జయ జానకీనాయక		


కరపత్రం విడుదల చేస్తున్న జేఏసీ సభ్యులు

సీపీఎస్ అంతం.. జేఏసీ పంతం

టేక్మాల్: సీపీఎస్ అంతం జేఏసీ పంతం నినాదంతో సెప్టెంబర్ 1న మెదక్ కలెక్టరేట్ వద్ద జరిగే నిరసనలకు మద్దతుగా ఆగస్టు 28న సన్నాహక ర్యాలీ కార్యక్రమం మెదక్ పట్టణంలో నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. శనివారం ఉద్యోగ ఉపాధ్యాయులు సీపీఎస్ అంతం.. జేఏసీ పంతం కరపత్రాన్ని మండలకేంద్రమైన టేక్మాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. సీపీఎస్ అంతమయ్యేంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజుపవార్, హీరాలాల్, అజ్జర్‌హుస్సేన్, మాధవాచారి, అజీజ్, లోక్యానాయక్, నమీమ్, వేణు, రవీందర్, హరికృష్ణ, ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఎస్టీయూ జిల్లా నాయకుడు మల్లారెడ్డి

హవేళీఘణపూర్: సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ జిల్లా నాయకుడు మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సర్దన పాఠశాలలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్‌ను వ్యతిరేకిస్తూ నిర్వహించే ఛలోపత్ దివాస్‌కు ఎస్టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. 28వ తేదీన నిర్వహించే ఉపాధ్యాయ జాక్టో ఆధ్వర్యంలో సీపీఎస్ వ్యతిరేకిస్తూ మెదక్ పట్టణంలో నిర్వహించే బైక్‌ర్యాలీలో ఉపాధ్యాయులు పాల్గొనాలని, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లానాయకులు వసంతకుమార్, నాయకులు యాదవరెడ్డి, సిద్దిరాములు, దత్తు, వెంకటేశం, నాగరాజు, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

నాగాపూర్‌లో తట్టు, రుబెల్లా టీకాలు

హవేళీఘణపూర్: శనివారం మండల పరిధిలోని నాగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలను సర్పంచ్ పోచయ్య వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఒకసారి ఈ టాకను వేయిస్తే జీవితాంతం ఈ వ్యాధి రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, వీర్ సింగ్, ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పంట పొలాలను నష్టపరిచిన అడవి జంతువులు


పంట నష్టాన్ని చూపుతున్న రైతు

హవేళీఘణపూర్: శనివారం మండల పరిధిలోని నాగాపూర్ గ్రామం లోని పంట పొలాల్లో అడవి జంతువులైన కడుదువులు శుక్రవారం రాత్రి వచ్చి పంట పొలాన్ని మొత్తం మేసి పోయిందని బాధితులు చాకలి బాగయ్యకు చెందిన మూడెకరాలు, మున్నమ్మ రెండెకరాల పంటను మొత్తం మేసి పోయాయని తెలిపారు. పంటపొలం తీవ్రంగా నష్టపోవడంతో తాము చేసిన కష్టం వృథా అయిందని వాపో యారు. పంట నష్టపరిహారాన్ని అటవీ అధికారులు ఇవ్వాలని బాధితులు వేడుకుంటున్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

పెద్దశంకరంపేట : ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌విధానం రద్దు చేయాలని పేట జాక్టో ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాస్, మారుతి, విఠల్, అశోక్, కుమార్ అన్నారు. శనివారం పేట మండల వనరుల కేంద్రంఎదుట జాక్టో ర్యాలీ కరపత్రం ఆవిష్కరించారు. 28న జిల్లా కేంద్రమైన మెదక్‌లో జాక్టో ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాక్టో బాధ్యులు లింగారెడ్డి, కుమార్, సంగమేశ్వర్, అశోక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'చవితి' వేడుకలు




అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు, టేక్మాల్ మండలంలో ప్రతిష్ఠించిన బొజ్జగణపయ్య

టేక్మాల్: టేక్మాల్ మండలంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొజ్జ గణపయ్యకు కుడుములు, ఉండ్రాళ్ళు సమర్పించి ఘనంగా పూజించారు. మండలంలోని అన్ని గ్రామాలు, ఆలయాల వద్ద, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా అలంకరించిన వినాయక మండపాల్లో బొజ్జగణపయ్య విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. యువజన సంఘాలు, ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రాత్రివేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నారు.

అల్లాదుర్గంలో

అల్లాదుర్గం : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అల్లాదుర్గం మండలంలో వాడ వాడల వినాయక విగ్రహాలు నెలకొల్పారు. మండలంలోని ఆయా గ్రామాలలోని పలు యువజన సంఘాల నాయకులు, భక్తులు అంగ రంగ వైభవంగా ప్రతి ఒక్కరిని ఆకట్టు కొనేలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణేష్ విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వీటి ఏర్పాట్లలో ఆయా సంఘాల నాయకులు,నిర్వాహకులు ఖర్చుకు వెనకాడకుండా పోటీ పడి ఈ మండపాలను పలు రకాల దుస్తులతో తీర్చి దిద్దారు.




టేక్మాల్ మండలంలో, రేగోడులో, పెద్దశంకరంపేటలో ప్రతిష్ఠించిన గణనాథులు




మెదక్ పట్టణంకోలిగడ్డలో, ఇందిరాకాలనీలో, శ్రీ కామాక్షి, సాహితి గణేష్ మండలి ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న గణపతి కొలువుదీరిన భారీ గణనాథులు

'స్కూల్‌గేమ్స్' విజేతలకు బహుమతులు

ములుగు: శరీర దారుఢ్యం పెంచుకునేందుకు, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎంఈవో వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడు కూడా పోటీలను ఘనంగా నిర్వహించామన్నారు. మండలంలోని 9జిల్లా పరిషత్, 4ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కాగా ఈ పోటీల్లో బాలుర ఖోఖో సీనియర్స్‌లో ములుగు జిల్లా పరిషత్ పాఠశాల ప్రథమ బహుమతి, క్షీరసాగర్ పాఠశాల ద్వితీయ బహుమతి, బాలుర జూనియర్స్ ఖోఖోలో స్వామి వివేకానంద పాఠశాల ప్రథమ, క్షీరసాగర్ పాఠశాల ద్వితీయ బహుమతులు సాధించగా, బాలికల ఖోఖో సీనియర్స్‌లో ములుగు గురుకుల పాఠశాల ప్రథమ బహుమతి, ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, బాలికల జూనియర్ విభాగంలో క్షీరసాగర్ ప్రథమ, స్వామి వివేకానంద పాఠశాల ద్వితీయ బహుమతులు సాధించాయి.


టేక్మాల్ మండలంలో ప్రతిష్ఠించిన బొజ్జగణపయ్య

ఘనంగా పూజలందుకున్న గణనాథులు




రేగోడు బ్రహ్మేంద్ర కాలనీలో, గ్రామ పంచాయతీ వద్ద

రేగోడులో కొలువు దీరిన వినాయకులు

రేగోడు : మండల కేంద్రమైన రేగోడుతో పాటు ఆయా గ్రామాల్లో వినాయకులు కొలువు దీరారు. భక్తి శ్రద్ధలతో మండపాలను ఏర్పాటు చేసి వినాయకులను ప్రతిష్ఠించారు. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రేగోడు గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన 13 ఫీట్ల భారీగణేషుడు కొలువు దీరాడు. బ్రహ్మేంద్రకాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుబలి గణేషుడు గ్రామ పంచాయతీ వద్ద ఆరు అడుగుల మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు.



రేగోడు గణేష్ గడ్డ వద్ద 12 అడుగుల వినాయకుడు

పెద్దశంకరంపేటలో



పెద్దశంకరంపేటలో చావిడి వద్ద వినాయకుడు

పెద్దశంకరంపేట : మండల కేంద్రమైన పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయాగ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. శుక్రవారం వినాయకచవితి పండుగను భక్తిశ్రద్ధలతో వినాయకుడిని ప్రతిష్టించి ప్రత్యేకపూజలు చేశారు.

హవేళిఘణపూర్‌లో

హవేళీఘణపూర్: మండల పరిధిలోని పలు గ్రామాలల్లో యువకులు, చిన్నపిల్లల డ్యాన్సుల మధ్య శుక్రవారం గణనాథుల విగ్రహాలను విధుల గుండా ఊరేగించి మండపాలల్లో ప్రతిష్ఠించారు. ప్రజలందరూ భక్తి శ్రద్దలతో పండగను ఘనంగా జరుపుకున్నారు.



నేతాజీ గణేష్ మండలి ప్రతిష్ఠించిన గణనాథుడు




మెదక్‌లో పూజలందుకున్న గణనాథుడు, సాయినగర్ కాలనీలో గణేష్ మండపం వద్ద నిర్వహిస్తున్న అన్నదానం

మెదక్ అర్బన్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే పూజిద్దాం.. అంటూ ద్వారకా సొసైటీ ఆధ్వర్యంలో వందల మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం ఉదయం ఉచితంగా అందజేశారు. ద్వారకా ట్రస్టు అధినేత మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. అలాగే తెలంగాణ జాగృతి, వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోడు పునూరి చంద్రపాల్, మున్సిపల్ వైస్‌చైర్మన్ రాగిఅశోక్ బాధ్యులు మ్యాడం బలరాం, శ్రీనివాస్, వనితక్లబ్ అధ్యక్షురాలు రాగివనజ తదితరులు పాల్గొన్నారు. కాగా తొలిరోజు గణనాథుడు తొలిపూజలను వేద పండితుల ఆధ్వర్యంలో అందుకున్నాడు. రెండోరోజు శనివారం అన్ని మండపాల వద్ద వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణి

నిజాంపేట: నిజాంపేట మండల కేంద్రంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐడియా డిస్ట్రిబ్యూటర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌ఐ ఆంజనేయులు హాజరై వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాగౌడ్, ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




నిజాంపేట మండల కేంద్రంలో కల్వకుంట్ల కొలువుదీరిన గణనాథులు

నిజాంపేటలో

నిజాంపేట: మండలంలోని కల్వకుంట, నస్కల్ గ్రామాల్లో యువకులు మండపాలు ఏర్పాటుచేసి గణనాథుడిని ప్రతిష్ఠించారు. మండల కేంద్రంలోని దుర్గా యూత్ వివేకానందయూత్ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటుచేశారు. స్థానిక గణేష్ మండలి నిర్వాహకులు ఎస్‌ఐ ఆంజనేయులకు సన్మానం చేశారు.

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట: వాడవాడలా గణాధులు కొలువుదీరారు. మొత్తం 200 బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. మండల కేంద్రంలో వ్యాపార దుకాణ సముదాయాల ఎదుట శివాజీయూత్ ఏర్పాటుచేసిన 4 అడుగుల మట్టి వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.





చిన్నశంకరంపేటలో, మెదక్‌లో కొలువుదీరిన గణనాథులు

బెల్టు షాపులు నడిపితే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ గోపాల్

రేగోడు : అక్రమ మద్యం దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఎక్సైజ్ సీఐ గోపాల్ అన్నారు. శనివారం రేగోడులో వైన్స్‌షాపు, కల్లు దుకాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ మద్యం నాటుసారా, గంజాయిలపై సమాచారం ఇవ్వాలని వరి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గ్రామాలలో దాడులు నింర్వహించి బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో కలసి కుంటలపై ఈతచెట్టు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ యాదగిరి, సిబ్బంది, ప్రభాకర్, కిషన్ తదితరులు ఉన్నారు.

రేగోడులో ఓ మోస్తరు వర్షం

రేగోడు : ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం చినుకులతో చెరువులు, కుంటల్లో నీరు చేరింది. శనివారం తెల్లవారు జాము వరకు వర్షం కురిసింది. రేగోడులో 52.2 మి.మీ. వర్షం నమోదైందని తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ వర్షంలో ఆరుతడి పంటలైన పత్తికి మేలు చేకూరగా, పెసర, మినుము, పంటలు పాడై పోయాయని రైతులు తెలిపారు. భారీవర్షం పడితేగాని చెరువులు, కుంటలు నిండవని అన్నారు. వర్షంతో వినాయకుల ప్రతిష్టాపనకు ఇబ్బందిగా మారింది. మండపాలు చినుకుతో చిత్తడిగా మారాయి.

పేటలో...

పెద్దశంకరంపేట : పెద్ద శంకరంపేటలో శుక్రవారం నుంచి శనివారం తెల్లవారు జామున వరకు కురిసిన వర్షం 42.4 మి.మీ వర్షం నమోదు అయిందని పేట తహసీల్దార్ అధికారులు తెలిపారు. ఈ వర్షంతో పలు అంతర్గత రహదారులు చిత్తడిగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వినాయకులను మండపాలకు తరలించే సమయంలో వర్షం కురియడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కొలువుదీరిన గణనాథుడు



నర్సాపూర్ పోస్టాఫీసు సమీపంలోని గణపతి



నర్సాపూర్ బస్టాండు సమీపంలోని గణపతి



శివ్వంపేటలో వినాయక యూత్ ఆధ్వర్యంలో

నర్సాపూర్: వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పట్టణంలో వాడవాడలా వినాయకుడి మండపాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం వినాయక చవితి పురష్కరించుకుని పట్టణంలో 30కిపైగా మండపాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మడపాలాలో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక విగ్రాహాలను ప్రతిష్టించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.

నర్సాపూర్ మండలంలో

నర్సాపూర్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: వినాయక చవితిని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడి విగ్రాహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కౌడిపల్లి మండలంలో 17 గ్రామ పంచాయతీల్లో 200లకు పైగా చిన్న, పెద్ద వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు.

కొల్చారంలో

కొల్చారం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. యువజన సంఘాలు, యువకులు అన్ని గ్రామాల్లో మండాపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. ఉదయం, సాయంత్రం గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద శుక్రవారం వినాయక విగ్రహాలను ప్రతిష్టించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

శివ్వంపేటలో

శివ్వంపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామాల్లో వాడవాడలా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పట్టణంలో భారీ వర్షం

నర్సాపూర్: పట్టణంలో శుక్రవారం రాత్రంతా ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. దీంతో 4.5సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాత్రంతా కురిసిన వర్షంతో చెరువులలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. మండలంలో ఇప్పటి వరకు ఒక్క నర్సాపూర్ చెరువు మినహా ఇతర గ్రామాల్లో ఎక్కడ కూడా చెరువుల్లోకి నీరు చేరలేదు. ఇదే విధంగా వర్షం కురిస్తే ఇక నుంచి చెరువులలోకి నీరు వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

ఈ రోడ్డును బాగు చేయరా ?



గుంతలో ఇరుక్కుపోయిన బస్సును నెట్టుతున్న ప్రయాణికులు

చిలప్‌చెడ్: మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో మిషన్ భగీరథలో భాగంగా ప్రధాన రహదారి ప్రక్కన తీసిన పైపులైన్ కాల్వలో బస్సు, టిప్పర్ దిగబడటంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథలో భాగంగా రహదారి ప్రక్కన కాల్వ తీయడంతో పాటు రోడ్డు మరమ్మతు పనుల వల్ల రహదారి అధ్వాన్నంగా తయారైందని, దీంతో రాకపోకలకు ఎంతో ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. శనివారం ఆర్టీసీ బస్సు ఈ కాల్వలో కూరుకుపోవడం వల్ల ప్రయాణికులు, స్థానికులు దాన్ని నెట్టడంతో బయటకు వచ్చిందన్నారు. అదేవిధంగా టిప్పర్ కూడా కాల్వలో దిగపడటంతో స్థానికులు ఎంత ప్రయత్నం చేసినా రాకపోవడంతో జేసీబీ సహాయంతో బయటకు తీయాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

టీకా కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర అధికారి

శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బిజ్లీపూర్, లచ్చిరెడ్డిగూడెం గ్రామాల్లో మిజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర మానిటరింగ్ అధికారి వంశీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిజిల్స్, రుబెల్లా టీకాలను తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా టీకాలను వేయించాలన్నారు. సెప్టెంబరు 25వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య కేంద్రాల వద్ద టీకాలను వేస్తారని చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు తప్పనిసరిగా టీకాలను వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌స్వర్ణలత, ఎంపీహెచ్‌వో దిగంబర్, ప్రభు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల విద్యార్థులకు రుబెల్లా టీకాలు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని రుస్తుంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేసినట్లు హెచ్‌ఎం ఆకుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేయించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

నర్సాపూర్‌రూరల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి అన్నారు. శనివారం మండలంలోని ఆవంచ గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయడం వల్ల రోగాల భారిన పడే అవకాశముందన్నారు.

బీజేపీలో చేరిన నర్సాపూర్ యువకులు

నర్సాపూర్: పట్టణానికి చెందిన 50 మంది యువకులు శనివారం బీజేపీలో ఆ పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమేష్‌గౌడ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువకులు పార్టీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ముఖ్యంగా కేంద్రంలో మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. బీజేపీలో చేరిన వారిలో దినేష్‌చారి, ప్రవీణ్, నగేష్, కృష్ణ, లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్‌చారి, రాకేష్, మహేష్, గణేష్‌తో పాటు 50 మంది యువకులున్నారు.

ప్రతి ఇంటి వద్ద మొక్కలను నాటాలి

- ఆర్డీవో వెంకటేశ్వర్లు

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమానికి ప్రజలు కూడా సహకరించి ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మొక్కలను నాటాలని నర్సాపూర్ ఆర్డీవో బీ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని ఆర్డీవో క్వార్టర్ ప్రాంగణంలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలను పెంచడం ఎంతో అవసరమన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో కనీసం ఒక్క మొక్కనైనా పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఆర్డీవో సీనియర్ అసిస్టెంటు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్వార్టర్స్ వద్ద మొక్కను నాటుతున్న ఆర్డీవో

నర్సాపూర్ మండలంలో

నర్సాపూర్‌రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఎంపీడీవో శ్రవణ్‌కుమార్, ఎస్ఐ వెంకటరాజ్‌గౌడ్ అన్నారు. మండలంలోని మూసాపేట గ్రామంలో శనివారం హరితహారం కార్యక్రమంలో బాగాంగా గ్రామ శివారులో భారీగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రవణ్‌కుమార్, ఎస్ఐ వెంకటరాజ్ గౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించినప్పుడే హరితహారం కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగమ్మ, నాయకుడు మల్లేశం, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏదుల్లాపూర్‌లో

శివ్వంపేట: మండలంలోని ఏదుల్లాపూర్‌లో హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునందరెడ్డి, ఉపసర్పంచ్ కల్లూరి రాజు తదితరులున్నారు.



ఏదుల్లాపూర్‌లో మొక్కను నాటుతున్న హరికృష్ణ



మొక్కలను నాటుతున్న ఎస్ఐ వెంకటరాజ్‌గౌడ్

పంటలపై అవగాహన సదస్సు

చిలప్‌చెడ్: మండలంలోని చండూర్ గ్రామంలో అధికారులు పత్తి, వరి పంటలపై రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరువాక శాస్త్రవేత్త శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గులాబిరంగు పురుగు పత్తిని తీవ్రంగా నష్టపరుస్తుందని, దాన్ని తొలి దశలోనే గుర్తించి వేప నూనె లేదా కాశయంతో పిచికారి చేస్తే తెగుళ్ల నుంచి పంటను రక్షించవచ్చన్నారు. పంటలపై అధిక తీవ్రత గల మందులను పిచికారి చేయకుడదన్నారు. వరి పంటకు అధిక నీరు ఉపయోగించకుండా తక్కువ నీటితో సాగుచేసే విధానాన్ని తెలియజేశారు. అనంతరం గ్రామంలోని పంట చేనులో రోలింగ్‌మిషన్‌తో మందు వేసేవిధానాన్ని చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజు, డీఏవో పరశురాం, ఏడీఏ ఆదిలక్ష్మి, ఏవో రాజు, టెక్నికల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈవోలు ప్రేమ్‌రాజ్, స్రవంతి, భారతి, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీనివాస్

సినిమాలు

వెంకటేశ్వర(తూప్రాన్) — నేనే రాజు నేనే మంత్రి

పావని(వెల్దుర్తి) — ఫిదా

గుంతలను పూడ్చిన అధికారులు

నార్సింగి (చేగుంట): మిషన్ భగీరథలో పూర్తికాని పనులతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయమై ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. నార్సింగిలో పైపులైన్ తీసి గుంతలు అలాగే ఉండడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురాగా కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి పైపులైన్ కోసం తీసిన గుంతలను పూడ్చివేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని అధికారులు కాంట్రాక్టర్లకు సూచించారు.

డబుల్‌బెడ్రూంలను పరిశీలించిన ఎమ్మెల్యే

చేగుంట: మండలంలోని బీకొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. బీకొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూంలో మొదటి అంతస్తు శ్లాబు పూర్తయింది. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, బీకొండాపూర్ గ్రామ నాయకుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఇబ్రహీంపూర్‌కు ఎంపీ, ఎమ్మెల్యే రాక


డబుల్ ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

చేగుంట: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వస్తున్నారని ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్మించిన సహకార సంఘ భవన ప్రారంభోత్సవానికి ఎంపీ, ఎమ్మెల్యే హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, అధికారులు, సొసైటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మండలంలో భారీ వర్షం

వెల్దుర్తి: మండల వ్యాప్తంగా రెండ్రోజులుగా భారీ వర్షం కురియడంతో పంట పొలాలు నీట మునిగాయి. శనివారం నాటికి రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయాధికారి రాజునారాయణ తెలిపారు. రెండ్రోజులుగా రాత్రి వేళలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల చెరువులోకి నీరు చేరింది. కొన్ని చోట్ల భారీగా వరదతో పంట పొలాలు కొట్టుకుపోయాయి. భారీగా వర్షాలు కురియడంతో పంటలకు ఊపిరి పోసినట్లయిందని రైతులు తెలిపారు. పంటలను కాపాడేందుకు ఆ గణనాథుడే వర్షం కురిపించాడంటూ ఆనందంలో మునిగితేలారు. ఇలాగే మరో 45 రోజుల్లో చేతికందే పంటలకు 15 రోజులకోసారి వర్షాలు కురిస్తే తమ పంటలకు డోకా లేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

28న కలెక్టరేట్ వద్ద ధర్నా

తూప్రాన్: జిల్లా కేంద్రమైన మెదక్‌లో పీఎఫ్, ఈఎస్ఐ, డీసీఎల్ కార్యాలయాలు, ఈఎస్ఐ 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఈనెల 28న సోమవారం ధర్నా చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తూప్రాన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పీఎఫ్, ఈఎస్ఐ, డిప్యూటీ లేబర్ కమీషనర్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్‌లో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారకం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఈ కార్యక్రమానికి కార్మికులు భారీ సంఖ్యలో హాజరు కావాలని మహేందర్ రెడ్డి కోరారు.

ప్రజావాణి ఫిర్యాదుకు స్పందన

తూప్రాన్: పట్టణ శివారులోని పెద్దచెరువు స్మశానవాటిక స్థలం వద్ద వేసిన చెత్తను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్యర్యంలో తొలగించారు. తూప్రాన్‌లోని స్మశానవాటిక స్థలాల వద్ద చెత్త వేయడాన్ని ఆర్యవైశ్య సంఘం ఈనెల 7న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎంపీడీవో శ్రీనివాస్‌రావు ఆదేశాలతో చెత్తను తొలగించారు. తూప్రాన్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఐక్య సభ్య సమితి డైరెక్టర్ ఆకస్మిక మృతి

నార్సింగి (చేగుంట): ఐక్య సభ్య సమితి మెడ్వాన్ డైరెక్టర్ బత్తు పోశాద్రి (60) శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. మండల కేంద్రమైన నార్సింగికి చెందిన పోశాద్రి ఐక్య సభ్య సమితి స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక అవార్డులు అందుకున్న పోశాద్రి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. శనివారం నార్సింగిలో అంత్యక్రియలు నిర్వహించగా అధికారులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదలైన వినాయక చవితి సందడి


వెల్దుర్తి ముదిరాజ్ కులస్థులు ఆధ్వర్యంలో వినాయకుడు


వెల్దుర్తి యువసేన ఆధ్వర్యంలోని గణనాథుడు


చేగుంట కన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

తూప్రాన్: పట్టణంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వినాయక చవితి పండుగ కోసం పత్రీలు, పూలు, పండ్లు, విగ్రహాల కొనుగోలు చేశారు. ఇళ్లలో వినాయక విగ్రహాలు ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. తూప్రాన్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పల నర్సింలు గుప్తా, శ్రీసాయి ట్రస్టు, బొడ్డు శ్రీహరి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. తూప్రాన్ పట్టణంలో పది భారీ విగ్రహాలు, 20వరకు చిన్న విగ్రహాలు ఏర్పాటు చేశారు. తూప్రాన్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, సిద్ధివినాయక, సూర్యచంద్ర, అంబేద్కర్ సంఘం, కాణిపాక వినాయకుడు, బాపూజీ, రెడ్డి సంఘం ఆధ్యర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

తూప్రాన్ మండలంలో

తూప్రాన్‌రూరల్: తూప్రాన్ మండలంలో వినాయక చవితి పండుగ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తి ప్రపత్తులతో ప్రజలు వినాయకున్ని కొలిచారు. ప్రతి ఇంట్లోనూ వినాయకుడి ప్రతిమను ఉంచి సాంప్రదాయ సిద్దంగా పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్లు, తిపి పాయసాలను నైవేద్యంగా సమర్పించి కొలిచారు. రంగురంగుల విద్యుత్తు లైట్లతో మండపాలను అలంకరించారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: మండల వ్యాప్తంగా వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ప్రతిష్ట మహోత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరిగాయి. వెల్దుర్తిలోని జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు 39 ఏళ్లకు చేరుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కిష్టాగౌడ్ తెలిపారు. అంగడిపేట హనుమాన్ ఆలయం వద్ద ముదిరాజ్ కులస్థులు నిర్వహిస్థున్న ఉత్సవాలు 20ఏళ్లకు చేరుకున్నట్లు సంఘం సభ్యుడు, స్థానిక ఉపసర్పంచ్ వెంకటేశం తెలిపారు. స్థానిక స్ఫూర్తి పాఠశాల ఆవరణంలో వెల్దుర్తి యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల వ్యాప్తంగా గణనాథుల ప్రత్యేక పూజలు, భజనలతో భక్తి భావాన్ని పెంపొందిస్తూ వినాయక నవరాత్రుల సందడి నెలకొంది.

చేగుంటలో

చేగుంట: వినాయక చవితి పండగను మండల కేంద్రమైన చేగుంటతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రమైన చేగుంటలోని హనుమాన్ దేవాలయంలో, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, పద్మశాలీ సంఘంలో, లంబోదర యూత్ ఆధ్వర్యంలో, ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

మట్టి విగ్రహాల పంపిణి

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను వాడాలని చేగుంట ఎంపీపీ అల్లిరమ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వీరబ్రహ్మం తయారు చేసిన మట్టివినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పరంజ్యోతి, వనితా క్లబ్ అధ్యక్షురాలు సంధ్యారాణి, సంగమేశ్వర్ పంతులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, లింగమూర్తి, సిద్ధిరాంరెడ్డి, శివాజీ, లక్ష్మీనర్సయ్యతో పాటు వాసవి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


పద్మశాలి సంఘంలో ఆధ్వర్యంలోని వినాయక విగ్రహం


తూప్రాన్ స్టాల్‌వార్ట్స్ ఆధ్వర్యంలోని వినాయకుడు

చలో కలెక్టరేట్ కరపత్రం ఆవిష్కరణ

చేగుంట: కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ఎదుట చేపట్టిన ధర్నా కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. మండలంలోని రెడ్డిపల్లి కస్తూర్బా బాలికల విద్యాలయం వద్ద ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. పదో పీఆర్సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లకు రూ.37వేలు, ఉపాధ్యాయులకు రూ.28వేలు, మహిళా ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవులను వర్తింపజేయాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలనే తదితర సమస్యలతో ఈ నెల 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, మండలాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత తదితరులున్నారు.

యశ్వంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీసీ చైర్మన్

తూప్రాన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ (ఎప్పీఎం) జిల్లా అధ్యక్షుడు గుర్రాల యశ్వంత్‌రెడ్డి కుటుంబాన్ని రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. విషయం తెలియగానే శనివారం సాయంత్రం లింగారెడ్డిపేటకు విచ్చేసి యశ్వంత్‌రెడ్డి భార్యను పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం కాంట్రాక్టర్ కేకే.రావును సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఫోన్ కలువకుపోవడంతో తూప్రాన్ డీఈ సుభాష్ మాట్లాడారు. యశ్వంత్‌రెడ్డికి న్యాయం చేసేందుకు సోమవారం కాంట్రాక్టర్‌ను రప్పించాలని ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి డీఈకి సూచించారు.

పెన్షన్ల కోసం వృద్ధుల పడిగాపులు

నార్సింగి (చేగుంట): ఆసరా ఫించన్లు పోస్టాఫీస్‌లో ఇవ్వకపోవడంతో ఆందోళన చెందిన వృద్ధులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మండల కేంద్రమైన నార్సింగిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట వృద్ధులు ఆసరా ఫించన్ కోసం ఎదురుచూశారు. పోస్టాఫీసుల్లో బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు రాకపోవడంతో అక్కడ పింఛన్ ఇవ్వడం లేదు. దీంతె బాధితులంతా గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించగా స్పందించిన ఈవో పద్మావతి పోస్టాపీస్‌కు వెళ్లి తమ వేలిముద్రల ద్వారా ఆసరా పింఛన్‌ను పంపిణీ చేశారు.

నేడు గౌడ సంఘం ద్వితీయ మహాసభ

చేగుంట: తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి, మెదక్ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి బాలరాజుగౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం నిర్వహించే ద్వితీయ మహాసభలకు గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాగౌడ్, సిద్ధిరాములు గౌడ్ పాల్గొన్నారు.

సినిమాలు

వెంకటేశ్వర(తూప్రాన్)

నేనే రాజు నేనే మంత్రి

పావని(వెల్దుర్తి)

ఫిదా

గుంతలను పూడ్చిన అధికారులు

నార్సింగి (చేగుంట): మిషన్ భగీరథలో పూర్తికాని పనులతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయమై ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. నార్సింగిలో పైపులైన్ తీసి గుంతలు అలాగే ఉండడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురాగా కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి పైపులైన్ కోసం తీసిన గుంతలను పూడ్చివేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని అధికారులు కాంట్రాక్టర్లకు సూచించారు.

డబుల్‌బెడ్రూంలను పరిశీలించిన ఎమ్మెల్యే

చేగుంట: మండలంలోని బీకొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. బీకొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూంలో మొదటి అంతస్తు శ్లాబు పూర్తయింది. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ సొసైటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, బీకొండాపూర్ గ్రామ నాయకుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఇబ్రహీంపూర్‌కు ఎంపీ, ఎమ్మెల్యే రాక



డబుల్ ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

చేగుంట: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వస్తున్నారని ఇబ్రహీంపూర్ సొసైటీ ఛైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్మించిన సహకార సంఘ భవన ప్రారంభోత్సవానికి ఎంపీ, ఎమ్మెల్యే హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, అధికారులు, సొసైటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మండలంలో భారీ వర్షం

వెల్దుర్తి: మండల వ్యాప్తంగా రెండ్రోజులుగా భారీ వర్షం కురియడంతో పంట పొలాలు నీట మునిగాయి. శనివారం నాటికి రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయాధికారి రాజునారాయణ తెలిపారు. రెండ్రోజులుగా రాత్రి వేళలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల చెరువులోకి నీరు చేరింది. కొన్ని చోట్ల భారీగా వరదతో పంట పొలాలు కొట్టుకుపోయాయి. భారీగా వర్షాలు కురియడంతో పంటలకు ఊపిరి పోసినట్లయిందని రైతులు తెలిపారు. పంటలను కాపాడేందుకు ఆ గణనాథుడే వర్షం కురిపించాడంటూ ఆనందంలో మునిగితేలారు. ఇలాగే మరో 45 రోజుల్లో చేతికందే పంటలకు 15 రోజులకోసారి వర్షాలు కురిస్తే తమ పంటలకు డోకా లేదని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

28న కలెక్టరేట్ వద్ద ధర్నా

తూప్రాన్: జిల్లా కేంద్రమైన మెదక్‌లో పీఎఫ్, ఈఎస్ఐ, డీసీఎల్ కార్యాలయాలు, ఈఎస్ఐ 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఈనెల 28న సోమవారం ధర్నా చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తూప్రాన్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పీఎఫ్, ఈఎస్ఐ, డిప్యూటీ లేబర్ కమీషనర్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్‌లో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారకం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఈ కార్యక్రమానికి కార్మికులు భారీ సంఖ్యలో హాజరు కావాలని మహేందర్ రెడ్డి కోరారు.

ప్రజావాణి ఫిర్యాదుకు స్పందన

తూప్రాన్: పట్టణ శివారులోని పెద్దచెరువు స్మశానవాటిక స్థలం వద్ద వేసిన చెత్తను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్యర్యంలో తొలగించారు. తూప్రాన్‌లోని స్మశానవాటిక స్థలాల వద్ద చెత్త వేయడాన్ని ఆర్యవైశ్య సంఘం ఈనెల 7న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎంపీడీవో శ్రీనివాస్‌రావు ఆదేశాలతో చెత్తను తొలగించారు. తూప్రాన్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షించారు.

ఐక్య సభ్య సమితి డైరెక్టర్ ఆకస్మిక మృతి

నార్సింగి (చేగుంట): ఐక్య సభ్య సమితి మెడ్వాన్ డైరెక్టర్ బత్తు పోశాద్రి (60) శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. మండల కేంద్రమైన నార్సింగికి చెందిన పోశాద్రి ఐక్య సభ్య సమితి స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక అవార్డులు అందుకున్న పోశాద్రి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. శనివారం నార్సింగిలో అంత్యక్రియలు నిర్వహించగా అధికారులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాలొన్నారు.

మొదలైన వినయాక చవితి సందడి



వెల్దుర్తి ముదిరాజ్ కులస్థులు ఆధ్వర్యంలో వినాయకుడు



వెల్దుర్తి యువసేన ఆధ్వర్యంలోని గణనాథుడు



చేగుంట కన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

తూప్రాన్: పట్టణంలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వినాయక చవితి పండుగ కోసం పత్రీలు, పూలు, పండ్లు, విగ్రహాల కొనుగోలు చేశారు. ఇళ్లలో వినాయక విగ్రహాలు ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. తూప్రాన్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పల నర్సింలు గుప్తా, శ్రీసాయి ట్రస్టు, బొడ్డు శ్రీహరి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. తూప్రాన్ పట్టణంలో పది భారీ విగ్రహాలు, 20వరకు చిన్న విగ్రహాలు ఏర్పాటు చేశారు. తూప్రాన్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, సిద్ధివినాయక, సూర్యచంద్ర, అంబేద్కర్ సంఘం, కాణిపాక వినాయకుడు, బాపుజీ, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు.

తూప్రాన్ మండలంలో

తూప్రాన్‌రూరల్: తూప్రాన్ మండలంలో వినాయక చవితి పండుగ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తి ప్రపత్తులతో ప్రజలు వినాయకున్ని కొలిచారు. ప్రతి ఇంట్లోనూ వినాయకుడి ప్రతిమను ఉంచి సాంప్రదాయ సిద్దంగా పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్లు, తిపి పాయసాలను నైవేద్యంగా సమర్పించి కొలిచారు. రంగురంగుల విద్యుత్తు లైట్లతో మండపాలను అలంకరించారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: మండల వ్యాప్తంగా వినాయక చవితిని పురస్కరించుకొని వినాయక ప్రతిష్ట మహోత్సవాలు ఎంతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరిగాయి. వెల్దుర్తిలోని జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాలు 39 ఏళ్లకు చేరుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కిష్టాగౌడ్ తెలిపారు. అంగడిపేట హనుమాన్ ఆలయం వద్ద ముదిరాజ్ కులస్థులు నిర్వహిస్థున్న ఉత్సవాలు 20ఏళ్లకు చేరుకున్నట్లు సంఘం సభ్యుడు, స్థానిక ఉపసర్పంచ్ వెంకటేశం తెలిపారు. స్థానిక స్ఫూర్తి పాఠశాల ఆవరణంలో వెల్దుర్తి యువసేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల వ్యాప్తంగా గణనాథుల ప్రత్యేక పూజలు, భజనలతో భక్తి భావాన్ని పెంపొందిస్తూ వినాయక నవరాత్రుల సందడి నెలకొంది.

చేగుంటలో

చేగుంట: వినాయక చవితి పండగను మండల కేంద్రమైన చేగుంటతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రమైన చేగుంటలోని హనుమాన్ దేవాలయంలో, కన్యకాపరమేశ్వరి దేవాలయంలో, పద్మశాలీ సంఘంలో, లంబోదర యూత్ ఆధ్వర్యంలో, ముదిరాజ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

మట్టి విగ్రహాల పంపిణి

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను వాడాలని చేగుంట ఎంపీపీ అల్లిరమ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వీరబ్రహ్మం తయారు చేసిన మట్టివినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పరంజ్యోతి, వనితా క్లబ్ అధ్యక్షురాలు సంధ్యారాణి, సంగమేశ్వర్ పంతులు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, లింగమూర్తి, సిద్ధిరాంరెడ్డి, శివాజీ, లక్ష్మీనర్సయ్యతో పాటు వాసవి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



పద్మశాలి సంఘంలో ఆధ్వర్యంలోని వినాయక విగ్రహం



తూప్రాన్ స్టాల్‌వార్ట్స్ ఆధ్వర్యంలోని వినాయకుడు

చలో కలెక్టరేట్ కరపత్రం ఆవిష్కరణ

చేగుంట: కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ఎదుట చేపట్టిన ధర్నా కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. మండలంలోని రెడ్డిపల్లి కస్తూర్భా బాలికల విద్యాలయం వద్ద ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. పదో పీఆర్సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లకు రూ.37వేలు, ఉపాధ్యాయులకు రూ.28వేలు, మహిళా ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సెలవులను వర్తింపజేయాలని, హెల్త్‌కార్డులు జారీ చేయాలనే తదితర సమస్యలతో ఈ నెల 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, మండలాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత తదితరులున్నారు.

యశ్వంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీసీ చైర్మన్

తూప్రాన్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ (ఎప్వీఎం) జిల్లా అధ్యక్షుడు గుర్రాల యశ్వంత్‌రెడ్డి కుటుంబాన్ని రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. విషయం తెలియగానే శనివారం సాయంత్రం లింగారెడ్డిపేటకు విచ్చేసి యశ్వంత్‌రెడ్డి భార్యను పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం కాంట్రాక్టర్ కేకే.రావును సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఫోన్ కలువకుపోవడంతో తూప్రాన్ డీఈ సుభాష్ మాట్లాడారు. యశ్వంత్‌రెడ్డికి న్యాయం చేసేందుకు సోమవారం కాంట్రాక్టర్‌ను రప్పించాలని ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి డీఈకి సూచించారు.

పెన్షన్ల కోసం వృద్ధుల పడిగాపులు

నార్సింగి (చేగుంట): ఆసరా ఫించన్లు పోస్టాఫీస్‌లో ఇవ్వకపోవడంతో ఆందోళన చెందిన వృద్ధులు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. మండల కేంద్రమైన నార్సింగిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట వృద్ధులు ఆసరా ఫించన్ కోసం ఎదురుచూశారు. పోస్టాఫీసుల్లో బయోమెట్రిక్ ద్వారా వేలిముద్రలు రాకపోవడంతో అక్కడ పింఛన్ ఇవ్వడం లేదు. దీంతె బాధితులంతా గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించగా స్పందించిన ఈవో పద్మావతి పోస్టాపీస్‌కు వెళ్లి తమ వేలిముద్రల ద్వారా ఆసరా పింఛన్‌ను పంపిణీ చేశారు.

నేడు గౌడ సంఘం ద్వితీయ మహాసభ

చేగుంట: తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి, మెదక్ జిల్లా ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి బాలరాజుగౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం నిర్వహించే ద్వితీయ మహాసభలకు గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాగౌడ్, సిద్ధిరాములు గౌడ్ పాల్గొన్నారు.

మట్టి గణపతిం భజే..



సంగారెడ్డిలోని చాణక్యపురికాలనీలో గణేశ్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ బస్వరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని వీరహనుమాన్ కాలనీలో విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం



ఆందోల్ మండలం రాల్పాడ్‌లో క్రౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని ఆటోనగర్‌లో మను ప్రజ్వల్ ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్ బ్రాహ్మణ వీధిలో సాయి సింధు ఏర్పాటు చేసిన విగ్రహం



చేగుంట మండలం పోతంశేట్‌పల్లిలో ఈఎస్ రెడ్డి ఆధ్వర్యంలో

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని అంతటా గణేశుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. వాడవాడల్లో గణనాథుడు విభిన్న రూపాల్లో కొలువయ్యాడు. అన్నిచోట్ల ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. ఈ సారి చాలా మంది ఇళ్లలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ (పీవోపీ) విగ్రహాల బదులు పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలను ఏర్పాటు చేశారు. అయితే మండపాల్లో మాత్రం పీవోపీ విగ్రహాలనే పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో మండపాల్లో కూడా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం.

- ఉమ్మడి జిల్లాలో వాడవాడల్లో కొలువైన విఘ్నేశ్వరుడు
- ఇళ్లల్లో మట్టి విగ్రహాలకే పూజలు
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో రకరకాల ప్రతిమల ఏర్పాటు

దండాలయ్యా..


ఉండ్రాలయ్యా



జహీరాబాద్ నియోజకవర్గంలోని కుసూ్నర్‌లో కరెన్సీ నోట్లతో అలంకరించిన గణేశుడి మండపం



మెదక్ జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటైన లంబోదరుడి విగ్రహం











మెదక్‌లో పంచముఖి గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం, జహీరాబాద్‌లోని కేవీకేలో ఏర్పాటు చేసిన మట్టి, నవధాన్యాలతో తయారైన విగ్రహం, మెదక్ మండలం ర్యాలమడుగులో ఏర్పాటైన మట్టి వినాయకుడు, మెదక్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం











నారాయణఖేడ్‌లోని నెహ్రూనగర్‌లో, మార్వాడి గల్లీలో, నర్సాపూర్ సాయిబాబా ఆలయంలో, ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో, తూప్రాన్‌లోని బాపూజీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలు



సంగారెడ్డిలోని గంజిమైదానంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతులు



సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురంలో ఏర్పాటు చేసిన ఆవుపేడ వినాయక విగ్రహ పూజల్లో పాల్గొన్న భక్తులు



సిద్దిపేటలోని దీకొండ మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



గజ్వేల్ నగరపంచాయతీ పరిధిలోని సంగుపల్లిలో మహంకాళి కిషన్ గడ్డితో తయారు చేసిన 22అడుగుల చోటాభీమ్ ఆకృతిలోని ఏకదంతుడు




గజ్వేల్ శివాలయం వీధిలో గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న వైస్‌చైర్‌పర్సన్

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్ట్‌లాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్ట్‌లాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

